www.manasamajam.com Contact no.9014823869, 9505285656

# మన సమాజం

తెలుగు డిజిటల్ దినపత్రిక

Truth towards the society

చైర్మెన్ : పార్వతి సురేష్ కుమార్

ఎడిటర్ : పార్వతి రాజేష్ కుమార్

infmanasamajam@gmail.com | సంపుటి : 2 సంచిక : 152 | బుధవారం 29 - మే-2024 | పేజీలు : 4

WANTED

విలేకరులు కావలెను

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

మనసమాజం తెలుగు దినపత్రికలో నిఖార్సైన జర్నలిస్టుగా నిలబడాలనుకుంటున్నారా? అన్ని తరహా వార్తలు, కథనాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలని కోరుకుంటున్నారా? తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, మండలాల్లో రిపోర్టర్లుగా పనిచేసేందుకు రండి..మీ కలాలకు పదును పెట్టండి..

## ఆర్టీఏపై ఏసీబీ పంజా



- రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో దాడులు
- ఆఫీసులు, చెక్‌పోస్టుల్లో తనిఖీలు
- ఏసీబీ అదుపులో ఆర్టీఏ ఏజెంట్లు
- రూ.2.7లక్షల నగదు, పత్రాలు సీజ్

హైదరాబాద్, మే 28 :
రాష్ట్రవ్యాప్తంగా రవాణా శాఖ కార్యాలయాలు, చెక్‌పోస్టులపై ఏసీబీ దాడులు చేపట్టింది. రవాణాశాఖపై ప్రభుత్వానికి వరుస ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ ఏసీబీ దాడులు జరిగినట్టు సమాచారం. అంతరాష్ట్ర చెక్ పోస్టుల వద్ద నిత్యం మిగతా 2లో..

# మోడీ వర్సెస్ రాహుల్

## దేశం మార్పు కోరుకుంటోందా !?



హైదరాబాద్ మే 28:
పదేళ్ళ పాటు మోడీ పాలన చూసింది దేశం. అభివృద్ధి చేశామని బీజేపీ నేతలు చెబుతున్నారు. కానీ సగటు ప్రజనీకానికి భారాలు బాగానే పడ్డాయి. గ్యాస్ బండ నుంచి పెట్రోల్ డీజీల్ వరకూ రేట్లు అమాంతం పెరిగాయి. అంతే కాదు ఆహార ద్రవ్యోల్బణం అంతకంతకు అధికం అవుతూ వస్తోంది. ఏమి కొనేటట్లు లేదు తినేటట్లు లేదు అన్న పరిస్థితి ఉంది. బీజేపీ ఎన్నికల్లో ప్రచార అస్త్రాలుగా చేసుకున్న వాటిని తమ విజయాలుగా చెప్పుకుంటున్న వాటిని చూస్తే సాధారణ ప్రజానీకానికి అవి ఎంతవరకూ కనెక్ట్ అయ్యాయి అనిపించకమానదు అంటున్నారు విశ్లేషకులు. 370 ఆర్టికల్ ని రద్దు చేయడం, ట్రిపుల్ తలాఖ్ రాముల వారి ఆలయం అయోధ్యలో కట్టడం మంచిదే. వీటిని ఎవరూ కాదని అనరు.కానీ వీటితో పాటే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. అందులో సగం నెరవేర్చినా బాగుండేది అన్న మాట ఉంది. అలాగే మధ్యతరగతి పేద వర్గాలకు ఊరటను ఇచ్చే చర్యలు అయితే ప్రతిసారీ ప్రవేశపెట్టిన పెద్దగా బడ్జెట్ లో లేవు అనే అంటున్నారు.ఆర్థిక వృద్ధి రేటు కూడా అనుకున్న స్థాయిలో పుంజుకోలేదన్న మాట ఉంది. దీంతో మళ్లీ అధికారంలోకి వస్తే ఏమి చేస్తామన్న దాని మీద బీజేపీ చెప్పేది ఏంటి అంటే జాతీయ వాదం గురించే. ఎంతసేపూ జాతీయ వాదాన్నే నమ్ముకుని ముందుకు పోతున్నారు తప్ప సగటు జీవితాలను ప్రభావితం చేసే అంశాలను అందుకుని వాటిని తాము అజెండాలో పెడతామని చెప్పడం లేదు.మరో వైపు చూస్తే రాహుల్ గాంధీ చాలా విషయాలు చర్చించారు. కాంగ్రెస్ మానిఫేస్టోలో కూడా పేదలు మధ్య తరగతి వర్గాకలు ఊరటను ఇచ్చే హామీలు ఉన్నాయి. ఉద్యోగాల విషయంలో వారికి హామీ ఉంది. ఆర్మీలో అగ్ని పథ్ లాంటి టెంపరరీ జాబ్స్ కాకుండా వాటిని రద్దు చేసి పూర్తి అవకాశాలు ఇస్తామని కూడా చెప్పుకొచ్చారు. అలాగే అనేక కీలక హామీలతో ధరాభారాలు తగ్గిస్తామని కూడా చెప్పారు. మొత్తానికి చూస్తే ఈ దేశంలో నూటికి తొంబై శాతం ఉండే సామాన్యుడు మధ్యతరగతి వర్గాలు కోరుకుంటున్న అంశాలతో కాంగ్రెస్ ప్రచారం చేసింది.ఇక రెండు సార్లు చాన్స్ మోడీకి బీజేపీకి ఇచ్చిన దేశం ఈసారి రాహుల్ వైపు చూస్తుందా అన్న చర్చ కూడా మొదలైంది. భారత్ జోడో యాత్రలో రాహుల్ సామాన్య ప్రజల్లో కనెక్ట్ అయిన విధానం ఆ మీదట ఆయన ప్రసంగాలలో వచ్చిన మార్పు, 2014 నాటికి 2024 నాటికి రాహుల్ మోడీని రాజకీయంగా ఢీ కొట్టిన తీరులో వచ్చిన మౌలికమైన మార్పులు ఇవ్వన్నీ జనంలో చర్చగా ఉన్నాయి.ఈసారి ఇండియా కూటమికి ఒక్క చాన్స్ ఎందుకు ఇవ్వకూడదు అన్నది ఉత్తరాదిన కొంత వినిపిస్తుంది అని అంటున్నారు. సౌత్ ఇండియాలో ఎటూ ఇండియా కూటమికి బలం ఉంది. కేరళ, తమిళనాడు, కర్నాటక, తెలంగాణాలో కలుపుకుంటే ఇండియా కూటమికి 80కి పైగా ఎంపీ సీట్లు రావచ్చు అని ఒక అంచనా ఉంది.ఇక ఉత్తరాదిన మహారాష్ట్ర, బీహార్ యూపీ ఉత్తరాఖండ్ రాజస్థాన్ లలో కూడా కూటమికి ఆదరణ మొదలైంది అని అంటున్నారు. యూపీలో ఈసారి కనీసంగా ఇరవై నుంచి పాతిక దాకా ఎంపీ సీట్లు ఇండియా కూటమి సాధిస్తుంది అని లెక్క వేస్తున్నారు. అలాగే పశ్చిమ బెంగాల్ మహారాష్ట్రలలో కూడా బీజేపీకి గట్టి దెబ్బ పడుతుందని అంటున్నారు.మరో వైపు చూస్తే యూపీలో బీజేపీకి 2019 నాటికే 80 సీట్లకు 62కి నంబర్ పడింది. ఇది 2014లో మిగతా 2లో..

## మరో మహమ్మారిని ఎదుర్కోక తప్పదు..!

- హెచ్చరించిన బ్రిటన్ ప్రభుత్వ మాజీ సలహాదారు



హైదరాబాద్ మే 28:
కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికిస్తూనే ఉన్నది. కొత్త కొత్త రూపాలను మార్చుకుంటూ పంజా విసురుతున్నది. మొన్నటి వరకు శాంతించిన వైరస్ మళ్లీ జడలువిప్పుతున్నది. ఇటీవల సింగపూర్ సహా పలు దేశాల్లో కేసులు పెరగడం సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ క్రమంలోనే బ్రిటన్ ప్రభుత్వ మాజీ ప్రధాన సలహాదారు సర్ పాట్రిక్ వాలెన్స్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరోనా తరహా మరో సంక్షోభాన్ని మానవాళి ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కరోనా వైరస్ మహమ్మారి భయంకరమైన అనుభవాల నుంచి ప్రపంచం బయటపడిందని.. అదే తరహా సంక్షోభం ఎదుర్కోవడం 'ఖచ్చితంగా అనివార్యం' అన్నారు. ఈ దిశలో అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన ప్రపంచదేశాలకు పిలుపునిచ్చారు. సంక్షోభం ఎదురైన సమయంలో తక్షణమే స్పందించేందుకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉం డాలని సూచించారు. అవసరమైన స్థాయిలో వైద్య పరీక్షల నిర్వహణ సామర్థ్యం, టీకాలు, చికిత్సలు అన్ని అందుబాటులో ఉంచుకోవాలని.. దాంతో లాక్‌డౌన్, సోషల్ డిస్టెన్స్ తదితర వంటి కఠిన చర్యలు అవసరం ఉండబోదన్నారు. 2021లో తాను చేసిన సూచలన్నీ 2023 నాటికి అనేక దేశాలు మరచిపోయాయన్నారు. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాద న్నారు. సైనిక అవసరాల విషయంలో ఎలా అప్రమత్తమై ఉంటామో.. సంక్షోభం కట్టడి చర్యలకు సైతం అంతే ప్రాధా న్యం ఇవ్వాల్సిందేనన్నారు. యుద్ధంతో నిమిత్తం లేకుండా ఆర్మీ అవసరాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లుగానే సంక్షోభ నివారణ వ్యవస్థలపై దృష్టి పెట్టాలని సూచించారు. సంక్షోభ సమయంలో వివిధ దేశాలు కలిసికట్టు చర్యలు తీసుకునేలా ఒప్పందం కుదుర్చుకునేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ చొరవ తీసుకోవాలని పాట్రిక్ వాలెన్స్ పిలుపునిచ్చారు.

## ఆదిలాబాద్‌లో రైతన్నలపైన లాఠీచార్జి..

- తీవ్రంగా ఖండించిన కేటీఆర్



హైదరాబాద్ మే 28:
ఆదిలాబాద్‌లో రైతన్నలపైన లాఠీచార్జిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. రైతన్నలపైన దాడి చేసిన ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతన్నలపైన దాడులు జరుగుతుంటే ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉండడం సిగ్గుచేటు అని కేటీఆర్ మండిపడ్డారు. రాజకీయాలు పక్కన పెట్టి రైతన్నల సమస్యలను పట్టించుకోవాలని ముఖ్యమంత్రికి కేటీఆర్ సూచించారు. ఐదు నెలల్లోనే రాష్ట్రం వ్యవసాయ సంక్షోభంలో కూరుకుపోవడం ముమ్మాటికి ప్రభుత్వ పరిపాలన వైఫల్య మే. రాష్ట్రంలో రైతన్నల సమస్యలపైన ముఖ్యమంత్రి వెంటనే ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించాలి. రైతన్నలపైన లాఠీచార్జ్ చేసిన అధికారులపైన కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతన్నలపైన ప్రభుత్వ దాడులు ఇలానే కొనసాగితే బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదని కేటీఆర్ హెచ్చరించారు. విత్తనాల కోసం బారులు తీరిన రైతన్నలపై లాఠీచార్జ్ అత్యంత దారుణం అన్న కేటీఆర్, ఇది రైతన్నలపైన ప్రభుత్వ దాడి అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లో రాష్ట్ర వ్యవసాయాలను ముఖ్యంగా రైతన్నల పరిస్థితి పూర్తిగా దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతన్నలకు కావాల్సిన సాగునీటి నుంచి మొదలుకొని, రైతుబంధు పెట్టుబడి సహాయం వరకు, చివరికి కనీసం విత్తనాలు అందించలేని దుర్మార్గపూరిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మార్పు తెస్తాం, ప్రజాపాలన అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ రైతన్నలపైన లాఠీఛార్జ్ పేరుతో దాడులు చేయడమే కాంగ్రెస్ పార్టీ తీసుకువస్తామన్న మార్పా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగం ఎలాంటి ఆందోళన పడకుండానే విత్తనాలు, ఎరువులు, 24 గంటల ఉచిత విద్యుత్తు ఇలా తమకు కావాల్సిన అన్నింటిని సాఫీగా అందు కున్నదని, కేవలం 5 నెలల్లోనే పరిస్థితి పూర్తిగా తారుమారు అయిందన్నారు. మిగతా 2లో..

## డ్యాములు, బరాజ్‌ల భద్రతపై ఫోకస్

- మరమ్మతు పనులపైనా ఇరిగేషన్‌శాఖ దృష్టి
- రాష్ట్రంలో 25 డ్యాములకే సేఫ్టీ ఇన్వెస్టిగేషన్స్
- 65 లిఫ్ట్ మరమ్మతులు తప్పనిసరి



- ఎన్‌డీఎస్ ఓఅండ్ఎం అధికారుల సమావేశం

3లో..



3లో..

## ఇజ్రాయెల్ కర్కశం..

- భూమ్మీద నరకం.. ఉన్మాద దాడితో 45 ప్రాణాలు బలి

## తెలంగాణలో బీర్ వార్..

# అసలేం జరిగింది?

తెలంగాణ సర్కారులో బీర్ వార్ షురూ అయ్యిందా? అన్నదిప్పుడు హాట్ టాపిక్ గా మారింది. దీనికి కారణం కొత్త బ్రాండ్ల మద్యం సరఫరా కోసం తెలంగాణలో ఎవరూ అప్లికేషన్లు పెట్టుకోలేదని సదరు శాఖా మంత్రి జూపల్లి క్రిష్ణారావు చెప్పటం తెలిసిందే. ఆయన నోటి నుంచి ఈ మాట వచ్చి వారం కూడా కాలేదు. కానీ.. అందుకు భిన్నంగా తమ కంపెనీకి సంబంధించిన ప్రముఖ బీర్ బ్రాండ్లను తెలంగాణలో సరఫరా చేసేందుకు అక్కడి ప్రభుత్వం తకు అధికారికంగా అనుమతులు ఇచ్చాయని పేర్కొంటూ మధ్యప్రదేశ్ కు చెందిన "సోం డిస్టలరీస్" ప్రకటించింది.సదరు కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజికి సైతం సమాచారాన్ని ఇచ్చింది. బీర్ వినియోగంలో దేశంలోనే అతి పెద్ద మార్కెట్లలో ఒకటి తెలంగాణ. ఈ నేపథ్యంలో తమ అమ్మకాల్ని పెంచుకోవటానికి.. కంపెనీ విస్తరణకు గణనీయమైన అవకాశం వచ్చినట్లుగా సోం డిస్టలరీస్ స్టాక్ ఎక్స్ఛేంజికి సమాచారం ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం నుంచి అనుమతి రావటం కీలక అడుగ్గా పేర్కొన్న సదరు కంపెనీ.. ఆ రాష్ట్రంలోని డిమాండ్ కు అనుగుణంగా బీరు సరఫరా చేయటానికి అవకాశం చిక్కినట్లుగా పేర్కొంది.తాజా అనుమతితో తమ బీర్ బ్రాండ్ల అమ్మకాలు భారీగా పెరుగుతాయని పేర్కొంది. ఈ లేఖలో తెలంగాణ ప్రభుత్వం తమకు ఎప్పటి నుంచి సరఫరా చేసేందుకు అనుమతి ఇచ్చిందన్న విషయాన్ని మాత్రం చెప్పలేదు. ఇదే సమయంలో తెలంగాణలో కొత్త బ్రాండ్ల బీర్లు అందుబాటులోకి రానున్నట్లుగా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది."పవర్ 10000బీ బ్లాక్ ఫోర్టీబీ హంటర్ స్ట్రాంగ్‌బీ వుడ్ పెకర్‌బీ హంటర్ బ్రాండ్" బీర్లు త్వరలో అందుబాటులోకి రానున్నట్లుగా సోషల్ మీడియాలో



ప్రచారం సాగుతోంది. దీంతో.. సంబంధిత శాఖా మంత్రికి తెలీకుండా బీర్ అనుమతుల్ని ప్రభుత్వం ఎలా ఇచ్చింది? అన్నది ప్రశ్నగా మారింది. ఇదే సమయంలో నాసిరకం బ్రాండ్లను రాష్ట్రంలో ప్రవేశ పెట్టటానికి వీలుగా రేవంత్ సర్కారు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా బీఆర్ఎస్ నాయకులు విమర్శలు గుప్పించటం గమనార్హం.రాష్ట్రంలో గడిచిన కొద్ది వారాలుగా బీర్ కొరత ఉందన్న విషయం తెలిసిందే. సార్వత్రిక ఎన్నికల వేళలో కొన్ని ప్రముఖ బీర్ బ్రాండ్లు రాష్ట్రంలో లభించలేదన్న వార్తలు భారీగా వచ్చాయి. అయితే.. గత ప్రభుత్వం బకాయిలు చెల్లించలేదన్న కారణంగా ఆయా సంస్థలు తమ సరఫరాను ఆపేసినట్లుగా చెబుతున్నారు. గత ప్రభుత్వం పెట్టిన బకాయిల్ని ఒక్కొక్కటిగా తమ ప్రభుత్వం తీరుస్తున్నట్లు మంత్రి జూపల్లి ఈ మధ్యన నిర్వహించిన మీడియా భేటీలో వెల్లడించారు.అంతేకాదు.. మిగతా 4లో..

## పిల్లలను విక్రయిస్తున్న ముఠా అరెస్టు..



- 16 మంది చిన్నారులను కాపాడిన రాచకొండ పోలీసులు

హైదరాబాద్ మే 28:
చిన్నారులను విక్రయిస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాను రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ముఠా నుంచి 16 మంది చిన్నారులను కాపాడారు. వీరిలో కొందరు ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలు ఉన్నట్టు గుర్తించారు పోలీసులు. ఇటీవల మేడిపల్లిలో చిన్నారి విక్రయంతో ఈ ముఠా వ్యవహారం మిగతా 4లో..

## చిహ్నాలను తొలగిస్తే ప్రజా ఉద్యమమే

- అవి రాచరికపు గుర్తులు ఏమాత్రం కావు
- వెయ్యేండ్ల సాంస్కృతిక వైభవ చిహ్నాలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- అధికారిక గీతంలో కీర్తించి, చిహ్నాంలో అవమానిస్తారా? మిగతా 3లో..

# రామ నామ స్మరణతో పులకించిన పంచముఖి

- భక్తి ప్రపత్తులతో హనుమాన్ చాలీసా పారాయణం
- ఐదున్నర గంటల పాటు ఏకధాటిగా కొనసాగింపు
- నిత్య శ్రీనివాస్ బృందంతో శ్రావ్యంగా పారాయణ గానం
- ఘనంగా హనుమత్ జయంతోత్సవాల ప్రారంభం
- దీక్ష స్వాములు, భక్తులకు ఆశీర్వచనాలు అందించిన అర్చకులు





**మందమర్రి, మే 28, (మన సమాజం):**
ఒకటి కాదు రెండు కాదు వందల కంఠాలు.. ఒకే శృతితో గానం.. ఒకే రాగం.. ఓకే తాళం అందులో ఆధ్యాత్మిక తన్మయత్వంలో తడిసిన స్వరాలన్ని ఏకధాటిగా గళమెత్తాయి. 'జయ హనుమాన జ్ఞాన గుణ సాగర.. జయ కపీశ తిహు లోక ఉజాగర' అంటూ హనుమాన్ చాలీసా పారాయణం చేశాయి. పట్టణంలోని పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న హనుమాన్ జయంతోత్సవాలను పురస్కరించుకుని తొలి రోజు హనుమాన్ చాలీసా పారాయణం జరిపారు. అటు చాలీసా పారాయణం.. ఇటు హనుమంతుడకి ప్రీతిపాత్రమైన మంగళవారం కావడంతో భక్తజన తాకిడి చెప్పనలవిగా మారింది. చిన్నారుల నుండి పెద్దల వరకూ పారాయణ మహా ఘట్టంలో పాలు పంచుకోవడం విశేషం. ఆద్యంతం వైభవోపేతంగా సాగిన పారాయణం ప్రతి ఒక్కరిని పరవశానికి గురి చేసిందని చెప్పొచ్చు. ఉదయం నుండి రామ నామ స్మరణతో పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయం పులకించి పోయింది. హనుమాన్ దీక్ష స్వాములు, భక్తుల కమనీయ గానాలపనతో మారుమోగింది.

పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతోత్సవాలు మంగళవారం కన్నుల పండువగా ప్రారంభం అయ్యాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. మంచిర్యాల నుండి వచ్చిన నిత్య శ్రీనివాస్ బృందం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించింది. కీ బోర్డు కళాకారుడు శ్రీధర్, అంజన్న ప్యాడ్, డోలక్ కిషోర్ బృందం హృద్యంగా పారాయణానికి సంగీతం సమకూర్చింది. వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధన గిరి అనంతాచార్యులు, పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయ అర్చకులు కృష్ణ చైతన్య ఆచార్య, శ్రీకాంత్ ఆచార్య ఆధ్వర్యంలో చాలీసా పారాయణ మహత్కార్యం కొనసాగింది. మంగళవారం ఉదయం ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమం అనంతరం చాలీసా పారాయణం లాంఛనంగా ప్రారంభించగా ఆలయ ధర్మకర్త దివంగత కలకుంట్ల సురేందర్ రావు సతీమణి లక్ష్మీ ప్రత్యేక అతిథులుగా కార్యక్రమానికి హాజరైనారు. మొత్తానికి ఉప్పొంగిన భావోద్వేగంతో.. చాలీసా పారాయణ సారాన్ని పుక్కిట పట్టింది భక్తజనం.

### ఐదు గంటల పాటు ఏకధాటి పఠింపు..

వందల మంది భక్తులు.. స్వాముల కోలాహలం మధ్య హనుమాన్ చాలీసా పారాయణం ఆరంభమైంది. ఉదయం 8.25 గంటలకు ప్రారంభమైన చాలీసా మధ్యాహ్నం 1:19 నిమిషాలకు పరిసమాప్తం అయ్యింది. అంటే దాదాపు ఐదు గంటల పాటు ఏకధాటిగా ఏకబిగిన కంఠాల స్వరాలతో సాఫీగా సాగిపోయింది. ఒక్కో వచనానికి ఒక్కో నిగూఢ అర్థాన్ని కూడగట్టుకున్న చాలీసా వ్యాక్యాలు నరనరాన భక్తి పారవశ్యాన్ని జీర్ణించుకుపోయేలా చేశాయనడంలో ఎలాంటి సందేహం లేదు. చాలీసా సాగుతున్నంత సేపు నిశబ్ధంగా.. ఆ ఆంజనేయ స్వామి పైనే మనస్సు లగ్నం చేశారు భక్తులు. పూర్తి ఏకాగ్రత, నిర్మలమైన.. నిష్కళంకమైన మనసుతో అతి బలవంతుడైన హనుమంతుడి మహా పరాక్రమ పారాయణ చరిత్రను నెమరు వేసుకున్నారు. పారాయణ సారాన్ని ఆసాంతం సేవించారు. ఒక్కసారి చాలీసా చదివితేనే కలతలు, ఈతిబాధలు తొలగిపోతాయనే భావనల నేపథ్యంలో 108 సార్లు పారాయణం చేస్తే ఇక చాలీసా శక్తియుక్తుల ప్రభావం ఎంత మేరకు ఉంటుందో అంచన వేయడం ఎవరి తరం.

### ప్రభు చరిత్ర సువివేకో రసియా..!

హనుమాన్ చాలీసాలోని ఒక్కో పాదం సారాన్ని ఆస్వాదిస్తే హృదయం జలదరిస్తుంది. మనస్సంతా ఉప్పొంగుతుంది. ఆ కోవలోకి మహాద్భుత కావ్యాలను తరిచి చూస్తే చాలీసాలో తరించి పోవాలనే భావనలు మొగ్గలు తొడుగుతాయని చెప్పొచ్చు. 'ప్రభు చరిత్ర సువివేకో రసియా రామ లఖన సీతా మన బసియా..' శ్రీ రామ చరిత్ర మనసుతో విను టలో తన్మయం పొందడమే కాక సీతా రామ లక్ష్మణులను మన స్సులో నిలుపుకున్న మహనీయుడవు అన్నది దానర్థం. అదేవిధంగా 'సహస్ర వదన తుమ్హారోయశగావై..అస కహి శ్రీపతి కంఠ లగావై' అంటూ చేసిన చాలీసా పారాయణం సారాన్ని ఓ సారి తడచి చూస్తే.. వేనోళ్ల కీర్తించిన శ్రీరాముడు ఆనందంలో నిను కౌగలించుకునెను' అన్నది క్లుప్తంగా దాగి ఉన్న పరమ సత్యం. 'లాయస జీవన లఖన జియాయే.. శ్రీ రఘువీర హరషి ఉరలాయే'.. అన్న పాదాల సారాంశంలోకి వెళితే.. సంజీవిని తీసుకొచ్చి లక్ష్మణుడిని బతికించిన ఆంజనేయ! నీ వల్ల రఘువీరుడైన శ్రీరాముడు ఎంతో ఆనందించారనేది దీని సారం.

### కలియుగ భక్తి సురభుడు హనుమాన్..

అన్ని దైవాల కంటే శ్రీ ఆంజనేయ స్వామికి ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఎవరైతే ఆయన్ని కొలుస్తారో.. అంతకు అన్ని రెట్లు కొంగు బంగారమై నిలిచి పోయే శక్తి సంపన్నుడు ఆంజనేయ స్వామి. రాముడికే ఊతమిచ్చిన ఆ ప్రభు ఆయన్నీ విశ్వసించిన భక్తులకు సహాయం చేయడా..! అన్న భావనలను ప్రతిరూపం. కనుకనే ఈ కలియుగంలో భక్తి సురభుడు.. శీఘ్ర నలధాత అని నిర్వచిస్తుంటారు. 'అన్ని దేవుళ్ళ కంటే హనుమంతున్ని పట్టుకుంటే చాలు అందరు దేవతలు ఆయన సన్నిధికి వచ్చి చేరరు' అనే భావాలకు కూడా చరిత్ర తార్కాణంగా నిలుస్తోంది. ఆ ప్రగాఢ విశ్వాసంతోనే మంగళవారం నాటి చాలీసా పారాయణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడం జరిగింది. పారాయణ అనంతరం ఆలయ ధర్మకర్త దివంగత కలకుంట్ల వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు. మొత్తానికి మొదటి రోజు కార్యక్రమం మరిచిపోలేని విధంగా భక్తి ప్రపత్తులతో మైమరిపించే రీతిలో కమనీయంగా సాగిపోయింది.





## నిందితులపై చర్యలు తీసుకోవాలి

వినాయక్‌నగర్, మే 28:
మహిళల ఫొటోలు తీసి బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్న నిజామాబాద్ నగరంలోని పోచమ్మగల్లిలో ఉన్న స్కానింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సెంటర్ ఎదుట మహిళా సంఘాలు ధర్నా చేశాయి. అనంతరం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, సీపీ కల్మేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు మాట్లాడుతూ పోచమ్మగల్లీలోని అయ్యప్ప డయాగ్నోస్టిక్ సెంటర్‌లో కంప్యూటర్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న నీలిప్రసాద్ మహిళల ఫొటోలు తీసి బ్లాక్‌మెయిల్ చేస్తున్నట్లు ఈ నెల 8న తమకు ఫిర్యాదు వచ్చిందని, కేసు నమోదు చేసుకొని ప్రసాద్‌ను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## అయ్యప్ప స్కానింగ్ సెంటర్‌కు షోకాజ్ నోటీసు

ఖలీల్‌వాడి, మే 28: అయ్యప్ప స్కానింగ్ సెంటర్‌లో మంగళవారం జిల్లా వైద్యారోగ్యశాఖ బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నలుగురు వైద్యులతో కూడిన ప్రత్యేక కమిటీని నియమించినట్లు డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్ తెలిపారు. కమిటీలో జీజీహెచ్ గైనిక్ హెడ్ ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్ డాక్టర్ అనుపమ, అసిస్టెంట్ ప్రొఫెసర్(రేడియాలజీ) జీజీహెచ్ డాక్టర్ శ్రావణి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అంజన, ఎంసీహెచ్ సర్వీసెస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లావణ్య ఉన్నారు. వీరు ఏడు రోజుల్లో కలెక్టర్‌కు నివేదిక అందించనున్నారు.

## కౌంటింగ్ సజావుగా నిర్వహించాలి

### రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు



కంఠేశ్వర్, మే 28:
నిబంధనలను పక్కాగా పాటిస్తూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సూచించారు. సీఎంసీలో జూన్ 4న నిర్వహించే పార్లమెంట్ ఓట్ల లెక్కింపును పురస్కరించుకొని కౌంటింగ్ సూపర్‌వైజర్లు, సహాయకులు, మైక్రో అబ్జర్వర్లకు మంగళవారం కలెక్టరేట్‌లో శిక్షణ తరగతులు నిర్వహించారు. కౌంటింగ్ సందర్భంగా పాటించాల్సిన నిబంధనలు, అనుసరించాల్సిన పద్ధతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. పలువురు సిబ్బంది సందేహాలను మాస్టర్ ట్రైనర్లు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బంది, అధికారులు అంకితభావంతో పనిచేయాలని, అనుమానాలు, గందరగోళానికి తావిచ్చేలా వ్యవహరించొద్దని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే సహాయ రిటర్నింగ్ అధికారుల దృష్టికి తేవాలని, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, సూక్ష్మపరిశీలకులు ఓట్ల లెక్కింపు ప్రక్రియలో క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ మకరంద్, డీపీవో చక్రవర్తి తరుణ్ కుమార్, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు విజయవంతం చేయాలి

- సమీక్ష సమావేశంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ మనోహర్
- అలరించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలని సూచన



మందమర్రి, మే 28, (మన సమాజం):
జూన్ 2వ తేదీన నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు విజయవంతం చేయాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ ఆదేశించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మందమర్రి సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో ఏర్పాటు చేయనున్న వేడుకలను ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించే విధంగా ఉండాలన్నారు. జూన్ రెండవ తేదీ ఉదయం 7.20 గంటలకు రామకృష్ణాపూర్ లోని ఠాగూర్ స్టేడియంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని జీఎం వెల్లడించారు. అనంతరం సూపర్ బజార్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి అక్కడి నుండి రామాలయం వరకు ర్యాలీ ఉంటుందని చెప్పారు. రామాలయం చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపానికి నివాళులు అర్పించి. అక్కడి నుండి మందమర్రి జీఎం కార్యాలయంలో ఉదయం 9 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నట్లు జీఎం మనోహర్ స్పష్టం చేశారు. 2వ తేదీన సాయంత్రం తెలంగాణ రుచులు, తినుబండారాల స్టాల్స్ సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సింగరేణి ఉద్యోగులు, కార్మికులు వారి కుటుంబ సభ్యులు పుర ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమీక్షా సమావేశంలో ఎస్ఓటుజీఎం రాజేశ్వర్ రెడ్డి, ఏజీఎం(ఈ అండ్ఎం) నాగరాజు, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాం సుందర్, మందమర్రి ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పోలేబాయిన యాగన్న ఆశయాలను కొనసాగిద్దాం

జాజిరెడ్డిగుడెం (సూర్యపేటజిల్లా)
సూర్యపేట జిల్లా జాజిరెడ్డిగుడెం మండలం సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు అమరుడు కామ్రేడ్ పోలేబోయిన యగన్న(వెంకన్న) 3వ వర్ధంతి సందర్భంగా పాటల సి. డి ఆవిష్కరణ చేయడం జరిగింది. ముందుగా స్తూపం వద్ద జెండా ఆవిష్కరణ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్ చేసి తన చిత్ర పటానికి పులా మాల వేసి నివాళులు అర్పించారు. సభకు సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి సబ్ డివిజన్ నాయ కులు పోలేబోయిన లింగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ యాగన్న దోపిడీ పిడలు లేని రాజ్యం కోసం జరిగే పోరాటం లో భాగస్వామ్యం అవుతూ తన ఊరు , కుటుంబాన్ని వదిలి పార్టీ పూర్తి కాలం కార్యకర్తగా బయటికి వచ్చి సూర్యపేట , తుంగతుర్తి డివిజన్ లోని గ్రామాలలోని సమస్యల పై నిరంతరం పనిచేస్తూ శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ 1980 దశకంలో పాత సూర్యపేట తాలూకా ప్రాంతంలో భూస్వామ్య , అరాచక, పెత్తందారులు , ప్రభుత్వం, పోలీసుల గ్రామాల మీద కొనసాగుతున్న అప్పటికి మొక్కుపోను ధైర్యంతో పోలీసు దాడులను, భూస్వామ్య గుండాల దాడులను తిపికొట్టడం లో అగ్రభాగాన నిలిచి,జాజి రెడ్డి గూడెం గ్రామంలో జరిగిన ఘర్షణలో తన పై కేసులు పెట్టబడిన, నిత్యం పోలీసులు గాలిస్తున్నా పార్టీ ఇచ్చినా చైతన్యంతో , ప్రజల ఆదరాభిమానాలతో ముందుకు సాగుతూ కార్యకర్తలకు మనోధైర్యం కల్పిస్తూ ముందుకు సాగాడు. 1990 లో జరిగిన సారా పోరాటం లో మా గ్రామానికి సారా వద్దు అనే పార్టీ పిలుపును అన్ని గ్రామాల్లో అమలు చేయించాడు. గ్రామాలు తిరుగుతున్న సందర్భంగా అరెస్టు అయ్యాడు అని అన్నారు . కామ్రేడ్ యాగన్న మే .27. 2021 నా అనారోగ్యంతో అమరుడయ్యాడు. ఈ సమాజంలో దోపిడీ పీడన లేని సమాజం కోసం పోరాడాడు తన ఆశాయాలను కొనసాగించడమే తనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్,ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షులు సంపేట కాశయ్య, అరుణోదయ డివిజన్ అధ్యక్షులు తడకమళ్ల సంజీవ్, గ్రామ కార్యదర్శి వడకల బయన్న, cpsu రాష్ట్ర నాయకులు చామ కూరి నర్సయ్య, పోలేబోయిన మధుకర్, PDSU జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి,డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, ప్రవీణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## మోడీ వర్సెస్ రాహుల్



**(మొదటిపేజీ తరువాయి)**
వచ్చిన 71 సీట్లకు తొమ్మిది తక్కువ. ఈసారి కూడా తగ్గుతుంది అని అంటున్నారు. బీహార్ లో కూడా 2019 నాటికే సీట్లు తగ్గాయి. ఈసారి ఇండియా కూటమి సవాల్ చేస్తోంది అని అంటున్నారు.ఇవన్నీ చూసిన మీదట ఇండియా కూటమికి 200 కంటే ఎక్కువ ఎంపీలు వచ్చే చాన్స్ ఉంది అని అంటున్నారు. ఢిల్లీ పంజాబ్ హర్యానా రాజస్థాన్, మధ్యప్రదేశ్ లలో కూడా ఇండియా కూటమికి కొంత అనుకూలంగా ఉందని అంటున్నారు. అలాగే హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ గత ఏడాది అధికారంలోకి వచ్చింది. ఆ హవా కొనసాగుతోంది. అసోం లో బీజేపీ వ్యతిరేకత కాంగ్రెస్ కి అనుకూలం కానుంది.ఇవన్నీ చూసినపుడు కాంగ్రెస్ సెంచరీ ని కొట్టడం ఖాయమనే అంటున్నారు. కాంగ్రెస్ వంద, కూటమిలోని ఇతర పార్టీలు మరో వందా సీట్లు తెచ్చుకుంటే మాత్రం ఈసారి ఢిల్లీ పీఠం మీద పందెం కాయడం ఖాయమని అంటున్నారు.మెల్లగా దేశంలో మార్పు కనిపిస్తోంది అని అది ఇండియా కూటమి విజయం మీద ప్రభావం చూపిస్తే ఎంపీ సీట్లు ఇంకా పెరిగినా ఆశ్చర్యం లేదు అంటున్నారు. దేశంలో మార్పు రావాలని కేంద్రంలో కొత్త ప్రభుత్వం రావాలన్నది అంతర్లీనంగా ఉన్న ఒక భావన అని అంటున్నారు. అది ఓట్ల రూపంలో ఎంతవరకూ టర్న్ అయింది అన్న దానిని బట్టే జూన్ 4 తరువాత దేశ రాజకీయ ముఖ చిత్రం మారుతుంది అని అంటున్నారు.

## ఆదిలాబాద్‌లో రైతన్నలపైన లాఠీచార్జి..

ఇది పూర్తిగా ప్రభుత్వ పరిపాలన వైఫల్యం అని కేటీఆర్ మండిపడ్డారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రైతన్నలు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైంది, మరోవైపు విత్తనాలు కూడా అందించలేని నిస్సహాయ స్థితికి చేరుకుందని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలపై చేసిన లాఠీ చార్జ్ పట్ల వెంటనే క్షమాపణ చెప్పాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, వ్యవసాయ వ్యవసాయ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ఈ సందర్భంలో, ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారం పేరిట, ఢిల్లీ పర్యటన పేరిట రైతాంగాన్ని పట్టించుకోకపోవడం పైన కేటీఆర్ మండి పడ్డారు. ఇప్పటికైనా రాజకీయాలు పక్కన పెట్టి రైతు సమస్యల పైన దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు వ్యవసాయ శాఖ మంత్రి రాష్ట్రంలో విత్తనాల కొరత, పంపిణీ, ప్రభుత్వ వైఫల్యంపైన వెంటనే ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి రైతన్నల కష్టాలు తొలగించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈరోజు రైతన్నలపైన లాఠీ చార్జ్ చేసిన పోలీస్ అధికారుల పైన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కేటీఆర్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రైతన్నలపైన ప్రభుత్వం ఇలా లాఠీ చార్జీల పేరుతో దాడులకు పాల్పడితే ఊరుకునేది లేదని రాష్ట్ర రైతన్నలకు అండగా ఉంటామని, అవసరమైతే పార్టీ తరఫున విస్తృతమైన నిరసనగా కార్యక్రమాలకు పిలుపునిస్తామని కేటీఆర్ ప్రభుత్వానికి హెచ్చరించారు.

# తెలంగాణ ఉద్యమంలో రేవంత్ పాత్ర ఏమిటి?..

## బీఆర్ఎస్ నేతలు ఫైర్




హైదరాబాద్ మే 28: 'తెలంగాణ ఉద్యమంలో రేవంత్‌రెడ్డి పాత్ర ఏమిటో చెప్పాలి?' అని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు ప్రశ్నించారు. ఆనాడు తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన ఈ రైఫిల్‌రెడ్డి చరిత్ర తెలంగాణ బిడ్డలందరికీ తెలుసునని స్పష్టం చేశారు. తెలంగాణ చరిత్ర నుంచి కాకతీయులను, నవాబులను ఎవరూ చెరపలేరని అన్నారు. ఖమ్మంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణలో గొలుసుకట్టు నేడు చెరువుల ఫలాలు పొందుతున్నామంటే అది కాకతీయుల గొప్పదనం కాక మరెవరిదవుతుందని ప్రశ్నించారు. తెలంగాణను తమదైన స్థాయిలో అభివృద్ధి పరిచిన ఘనత కూడా నవాబులకు ఉందని అన్నారు. కాకతీయులు, నిజాం నవాబులు తెలంగాణలో చేసిన అభివృద్ధిని, వారి గుర్తులను చెరిపివేయాలని ఆలోచన ఏ ఒక్కరూ చేయలేదని వద్దిరాజు రవిచంద్ర, తాతా మధు అన్నారు. చెరువులను చూసినా, చారిత్రక కట్టడాలను చూసినా కాకతీయులు, నవాబులే గుర్తుకొస్తారని తెలిపారు. కేసీఆర్ అంటే అభివృద్ధి అని స్పష్టం చేశారు. అలాంటి కేసీఆర్ ఆనవాళ్లను చెరపడం ఎవరి తరమూ కాదని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్‌ది చెరగని స్థానమని తేల్చిచెప్పారు. అంతటి కేసీఆర్‌ను ఏదో చేయాలని సీఎం రైఫిల్‌రెడ్డి (రేవంత్‌రెడ్డి) ప్రయత్నాలు చేయడం.. ఆయన అవివేకానికి నిదర్శనమని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో కేసీఆర్ చరిత్ర సుస్థిరంగా ఉంటుందని స్పష్టం చేశారు.

## రాష్ట్ర హైవేలు, పట్టణ రోడ్లపై ద్విచక్ర వాహనాలకు ప్రత్యేక లేన్లు

### కేంద్ర రవాణా శాఖ ప్రణాళిక



న్యూఢిల్లీ, మే 28: రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకొన్నది. రాష్ట్ర రహదారులు, పట్టణ రోడ్లపై ద్విచక్ర వాహనాల కోసం ప్రత్యేక లేన్లు నిర్మించేందుకు సంబంధించిన ముసాయిదా ప్లాన్‌ను సిద్ధం చేస్తున్నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. దేశంలో అధిక రోడ్డు ప్రమాదాలకు కారణంగా ఉన్న ట్రాఫిక్‌ను వేరుచేయడం దీని ప్రధాన లక్ష్యమని పేర్కొన్నాయి. ఇందులో భాగంగా పట్టణ ప్రధాన రహదారులపై పాదచారుల కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు నిర్మించనున్నట్టు తెలిపాయి. దేశంలో చోటుచేసుకొంటున్న దాదాపు 44 శాతం రోడ్డు ప్రమాదాలు, మరణాలకు టూవీలర్లే కారణంగా ఉంటున్నాయని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి.

## కవిత బెయిల్ కేసులో కేసీఆర్ ప్రస్తావన రాలేదు

### క్లారిటీ ఇచ్చిన లాయర్ మోహిత్‌రావు



హైదరాబాద్ మే 28: ఎమ్మెల్సీ కవిత బెయిల్ కేసుకు సంబంధించిన జరిగిన వాదనల్లో ఈడీ.. కేసీఆర్ ప్రస్తావన తీసుకురాలేదని ఆమె తరఫు న్యాయవాది మోహిత్‌రావు తెలిపారు. ఎక్కడా కూడా కేసీఆర్ పేరును ఈడీ రాయలేదని స్పష్టం చేశారు. లిక్కర్ స్కాం కేసులో కొందరు కావాలనే కేసీఆర్‌పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. వాదనల సందర్భంగా మాగుంట రాఘవ వాంగ్మూలాన్ని ఈడీ ప్రస్తావించిందని న్యాయవాది మోహిత్‌రావు తెలిపారు. తన తండ్రి గురించి మాగుంట రాఘవ ప్రస్తావించారని పేర్కొన్నారు. మాగుంట రాఘవ తన తండ్రి శ్రీనివాసులురెడ్డికి లిక్కర్ కేసులో ఉన్నవారిని పరిచయం చేశారని చెప్పారని తెలిపారు. శ్రీనివాసులు రెడ్డిని కేసీఆర్ పేరుకు అన్వయించి వార్తలు ప్రసారం చేయడం సరికాదని హితవు పలికారు. లిక్కర్ స్కాం కేసులో కేసీఆర్‌పై ఆరోపణలు అవాస్తవమని స్పష్టం చేశారు. ఈ మేరకు సంబంధిత వాంగ్మూల పత్రాన్ని న్యాయవాది మోహిత్‌రావు బహిర్గతం చేశారు.

## 'ఉపాధి' పనులు చేస్తుండగా గుండెపోటు వృద్ధుడి మృతి



భిక్కనూరు, మే 28: ఉపాధి హామీ పనులు చేస్తుండగా గుండెపోటుతో కూలీ మృతి చెం దిన ఘటన భిక్కనూరు మండల కేంద్రం లో మంగళవారం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన అంబల్ల మల్ల య్య (66) భిక్కనూరు కర్లోని కుంటలో జరుగుతున్న ఉపాధి హామీ పనులకు ఉద యం వెళ్లాడు. ఎప్పటిలాగే తోటి కూలీలతో కలిసి పనిచేస్తుండగా ఒక్కసారిగా ఛాతిలో నొప్పిరావడంతో అక్కడే కుప్పకూలాడు. గమనించిన స్థానికు లు, ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి కలిసి మల్లయ్యను కామారెడ్డి దవాఖానకు తరలించారు. పరీక్షలు చేసిన వైద్యులు గుండెపోటుతో మృతి చెందినట్లు నిర్ధారించారు. మల్లయ్య మృతదేహాన్ని ఎంపీడీవో, ఏపీవో పరిశీలించారు.

## రేవంత్ సంచలన నిర్ణయాలు!

- కేసీఆర్ ముద్రను తొలగించే ప్రయత్నాలుగా పలువురు అభివర్ణిస్తున్నారు.



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన పదేళ్ల తర్వాత ప్రభుత్వమే కాదు.. చాలా మారుతున్నాయనే చర్చ బలంగా జరుగుతుంది. సుమారు దశాబ్ద కాలం తర్వాత బీఆరెస్స్ ప్రభుత్వ స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. కేసీఆర్ స్థానంలో రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. అంతేకాదు... ఈ సమయంలో సంచలన మార్పులకు తెరలేపారు. దీంతో.. కేసీఆర్ ముద్రను తొలగించే ప్రయత్నాలుగా పలువురు అభివర్ణిస్తున్నారు. అవును... తెలంగాణలో దశాబ్ద కాలం తర్వాత ప్రభుత్వం మాత్రమే మారడం కాదు.. చాలా మార్పులకు శ్రీకారం చుట్టింది రేవంత్ సర్కార్. ప్రధానంగా గతంలో ఆయన.. తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్ళు లేకుండా చేస్తానని చేసిన శపథం నేరవేర్పు దిశగా అడుగులు పడుతు న్నాయని అంటున్నారు. తాజాగా తెలంగాణ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా రేవంత్ సర్కార్ తీసుకుంటున్న నిర్ణయాలు ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాయని చెబుతున్నారు. వివరాళ్లోకి వెళ్తే... తెలంగాణలో కేసీఆర్ సర్కార్ గతంలో ఏర్పాటు చేసిన చిహ్నాలను, తెలంగాణ గుర్తులను రేవంత్ సర్కార్ మార్చే ప్రయత్నం చేస్తుంది. ఇందులో భాగంగా... తెలంగాణ తల్లిగా కేసీఆర్ గుర్తించిన ప్రతిమతో పాటు అధికారిక చిహ్నంలో రేవంత్ సర్కార్ మార్పులు, చేర్పులను చేస్తోంది. ఈ జాబితా చాలా పెద్దదిగానే ఉందని అంటున్నారు. ఈ క్రమంలో... ప్రస్తుతం తెలంగాణ తల్లిగా కీర్తించబ డుతోన్న విగ్రహం దొరసానిలా ఉందని గతంలో రేవంత్ పలుమార్లు వ్యాఖ్యానించారు! దీంతో... తెలంగాణ తల్లికి మరో విగ్రహాన్ని తయారు చేయిస్తున్నారు. ఇదే సమయంలో... రాష్ట్ర అధికారిక చిహ్నం విషయంలోనూ చిత్రకారుడు రుద్ర రాజేశ్ తో చర్చలు జరిపారు. ప్రధానంగా చిహ్నంలో రాచరికపు ఆనవాళ్ళు లేకుండా పలు సూచనలు చేశారని తెలుస్తుంది. ఇక తెలంగాణ రాష్ట్ర గీతంగా అందె శ్రీ రాసిన "జయ జయహే తెలంగాణ"కు స్వయంగా దగ్గరుండి ఎంఎం కీరవాణితో స్వరకల్పన చేయిస్తున్నారు. వీటితో పాటు ఇప్పటికే వాహనాలు రిజిస్ట్రేషన్ కోడ్, ప్రభుత్వ సంస్థల పేర్లను "టీఎస్" నుంచి "టీజీ"కి మార్పించారు. తెలంగాణ జాతిపితగా కేసీఆర్ ను బీఆరెస్స్ కీర్తిస్తుండటంతో... జయ శంకర్ పేరును తెరపైకి తీసుకొచ్చారు! ఇలా ప్రతీ విషయంలోనూ రేవంత్ సర్కార్... పలు మార్పులు చేస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంటూ ఉండటంతో రాష్ట్రంలో ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. ఇందులో భాగంగా... తెలంగాణలో కేసీ ఆర్ ముద్రను లేకుండా చేసే పనిలో భాగంగానే ఈ మార్పులు, నిర్ణయాలు అనే కామెంట్లు బలంగా వినిపిస్తున్నాయి.

# చిహ్నాలను తొలగిస్తే ప్రజా ఉద్యమమే

- అవి రాచరికపు గుర్తులు ఏమాత్రం కావు
- వెయ్యేండ్ల సాంస్కృతిక వైభవ చిహ్నాలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- అధికారిక గీతంలో కీర్తించి, చిహ్నంలో అవమానిస్తారా?
- కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సరిహద్దులూ చెరిపేస్తారా?





హైదరాబాద్, మే 28 : రాష్ట్ర అధికార చిహ్నం నుంచి వెయ్యేండ్ల సాంస్కృతిక వైభవానికి చిహ్నాలైన కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను తొలగిస్తే సహించేది లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు హెచ్చరించారు. రాజకీయ ఆనవాళ్లను తొలగించాలన్న కక్షతో రాష్ట్ర అధికారిక చిహ్నాన్ని చెరిపేస్తే సహించబోమని స్పష్టంచేశారు. పౌరుషానికి ప్రతీకైన ఓరుగల్లు సాక్షిగా సంకుచిత నిర్ణయాలపై సమరశంఖం పూరిస్తామని, యావత్ తెలంగాణ సమాజాన్ని ఏకం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర చిహ్నం నుంచి కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను తొలగిస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనపై కేటీఆర్ మంగళవారం ఎక్స్ వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. వాటిని తొలగించడం అంటే తెలంగాణ చరిత్రను చెరిపేయడమేనని పేర్కొన్నారు. సీఎంది మూరపు ఆలోచన అని, రెండునాలల వైఖరి అని మండిపడ్డారు. రాష్ట్ర పరిపాలన పిచ్చోడి చేతిలో రాయిలాగా మారిందని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి పలు ప్రశ్నలు సంధించారు. 'మీకు కాకతీయ కళాతోరణంపై ఎందుకంత కోపం? చార్మినార్ చిహ్నం అంటే మీకెందుకంత చిరాకు?' అని ప్రశ్నించారు. అవి రాచరికపు గుర్తులు కావని, వెయ్యేండ్ల సాంస్కృతిక వైభవానికి చిహ్నాలని స్పష్టంచేశారు. వెలకట్టలేని తెలంగాణ అస్తిత్వానికి నిలువెత్తు ప్రతీకలని తెలిపారు. 'జయ జయహే తెలంగాణ' గీతంలో ఏమున్నదో తెలుసా? అని ప్రశ్నించారు. కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప, గోలొండ నవాబుల గొప్ప వెలుగే.. చార్మినార్ అని, అధికారిక గీతంలో కీర్తించి, అధికారిక చిహ్నంలో మాత్రం అవమానిస్తారా? అని నిలదీశారు. చార్మినార్ అంటే.. ఒక కట్టడం కాదని, విశ్వనగరంగా ఎదిగిన హైదరాబాద్‌కు ఐకాన్ అని గుర్తుచేశారు.కాకతీయ కళాతోరణం అంటే.. ఒక నిర్మాణం కాదని, సిరిసంపదలతో వెలుగొందిన ఈ నేలకు నిలువెత్తు సంతకమని పేర్కొన్నారు. తెలంగాణ అధికారిక చిహ్నం నుంచి వీటిని తొలగించడం అంటే తెలంగాణ చరిత్రను చెరిపేయడమేనని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గుండెలను గాయపరచడమేనని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పాలిస్తున్న కర్ణాటక రాష్ట్ర అధికారిక చిహ్నంలోనూ రాచరికరపు గుర్తులు ఉన్నాయని, మరి వాటిని కూడా తొలగిస్తారా? అని ప్రశ్నించారు. భారత జాతీయ చిహ్నంలోనూ అశోకుడి స్థూపం నుంచి స్వీకరించిన మూడు సింహాలు ఉన్నాయని, జాతీయ పతాకంలోనూ దశాబ్దాలుగా ధర్మచక్రం ఉన్నదని, వాటి సంగతేమిటో చెప్పండని నిలదీశారు.కాకతీయుల కాలంలో నిర్మించిన చెరువులనూ పూడ్చేస్తారా? ఒకప్పుడు రాచరికానికి చిహ్నంగా ఉన్న అసెంబ్లీని కూల్చేస్తారా? అంటూ సందేహం వ్యక్తంచేశారు. ఇవాళ తెలంగాణ గుర్తులు ారుస్తామంటున్నారని, రేపు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సరిహద్దులూ చెరిపేస్తారా? అని ప్రశ్నించారు. గత పదేండ్లుగా ప్రభుత్వ అధికారిక చిహ్నంపై యావత్ తెలంగాణ సమాజం ఆమోద ముద్ర ఉన్నదని, సబ్బండ వర్ణాల మనసు గెలుచుకున్న సంతకమూ ఉన్నదని పేర్కొన్నారు.

## హిందూ వివాహ ఎస్టీలకు ఆ చట్టం వర్తింపు




హైదరాబాద్, మే 28 : హిందూ సంప్రదాయాలను పాటిస్తూ ఆ పద్ధతి ప్రకారం వివాహం చేసుకున్న గిరిజన దంపతులకు విడాకులు మంజూరు చేసేందుకు హిందూ వివాహ చట్టాన్ని వర్తింపజేయొచ్చని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ వివాహాలు హిందూ సంప్రదాయ పద్ధతిలో జరిగినట్టు ఆధారాలుంటే హిందూ వివాహ చట్టం ప్రకారం విడాకులు మంజూరు చేయవచ్చని జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ తెలిపారు.వివరాల్లోకి వెళ్తే.. కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలానికి చెందిన కడావత్ శ్రీకాంత్, అశ్విత పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకునేందుకు కామారెడ్డి సివిల్ కోర్టును ఆశ్రయించడంతో.. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వారికి హిందూ వివాహ చట్టం వర్తించబోదంటూ పిటిషన్‌ను స్వీకరించలేదు. దీన్ని సవాలు చేస్తూ వారు దాఖలు చేసిన సివిల్ రివిజన్ పిటిషన్‌పై ఇటీవల హైకోర్టు విచారణ చేపట్టింది.

## టెట్ సోషల్ పరీక్షకు 83.02% హాజరు

హైదరాబాద్, మే 28 : రాష్ట్రంలో మంగళవారం నిర్వహించిన టెట్ (సోషల్) పరీక్ష కోసం 83.02 శాతం హాజరు నమోదైనట్టు టెట్ కన్వీనర్ రాధారెడ్డి తెలిపారు. తొమ్మిదో రోజు టెట్ పరీక్ష సెషన్-1లో 55 పరీక్ష కేంద్రాల్లో 82.65 శాతం, సెషన్ 2లో 47 కేంద్రాల్లో 84.30 శాతం హాజరు నమోదైందని వివరించారు.

## డ్యాములు, బరాజ్‌ల భద్రతపై ఫోకస్



- 65 లిఫ్ట్ మరమ్మతులు తప్పనిసరి
- ఎస్‌డీఎస్ ఓఅండ్ఎం అధికారుల సమావేశం

హైదరాబాద్, మే28 : రాష్ట్రంలోని డ్యాములు, బరాజ్ భద్రతపై ఇరిగేషన్‌శాఖ అధికారులు దృష్టిసారించారు. మంగళవారం జలసౌధలో స్టేట్ ఆర్గనైజేషన్(ఎస్‌డీఎస్ ఆపరేషన్స్ విభాగాల అధికారులు సమావేశమై రాష్ట్రంలోని అన్ని డ్యాములపై సమీక్ష నిర్వహించారు. గత ఏడాది ఎస్ ఓఅండ్ఎం విభాగాల మినిట్స్ చర్చించారు. డ్యామ్ చట్టం ప్రకారం డ్యాములు, బరాజ్ భద్రతను చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి ఈఎన్ అనిల్ ఈఎన్ నాగేందర్ సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు, కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన ఇంజినీరింగ్ కూడా హాజరయ్యారు. రాష్ట్రంలోని మీడియం, మేజర్ 174 ఉండగా వాటిలో కేవలం 25 డ్యాములకే సేఫ్టీకి సంబంధించిన ఇన్వెస్టిగేషన్స్ మిగతా వాటికి చేయాల్సిన అవసరం ఉంది. ఆయా డ్యాములన్నింటికీ డ్యామ్ ఎమర్జెన్సీ యాక్షన్ డిజైన్ ఇన్వెస్టిగేషన్స్ నిర్ణయించారు. డ్యాముల పటిష్టతను తెలుసుకునేందుకు చేసే డ్యామ్ వాటర్ చెందిన అధికారులతో చేయించనున్నట్టు తెలిసింది. ఆ సంస్థ నుంచి 20 నుంచి 25 మంది వరకు సిబ్బందిని ఎంపిక చేసి శిక్షణ ఇప్పించి బ్రేకింగ్ పాటు ఎమర్జెన్సీ యాక్షన్ సిద్ధం చేయించాలని నిర్ణయించారు. ఇటు డిజైన్ సెంట్రల్ చేయించాలని నిర్ణయించారు.దానికి సంబంధించి పలు మోడల్స్ పరిశీలిస్తున్నట్టు తెలిసింది. ఆయా డ్యాముల పరిధిలో వస్తున్న ఫ్లడ్ గత 40 ఏండ్లలో వచ్చిన వరద ఎంత.. ఆ డ్యాములను ఎంత ఫ్లడ్ కట్టారు వంటి వాటిని తేల్చనున్నారు. మరోవైపు కామన్ మహారాష్ట్ర, కర్ణాటక అధికారులతోనూ సమావేశంలో చర్చించినట్టు తెలిసింది. నారాయణపూర్ సమావేశంలో పాల్గొనగా.. ఆయన నారాయణపూర్ ఇన్వెస్టిగేషన్స్ చెప్పినట్టు తెలిసింది.ఆల్మట్టి ప్రాజెక్టు గురించి అడగ్గా.. తనకు తెలియదని చెప్పినట్టు సమాచారం. రాష్ట్రంలోని చిన్న,మధ్య తరహా లిఫ్ట్ రిపేర్లపై ఓఅండ్ఎం సమావేశంలో చర్చించారు. దాదాపు 65 లిఫ్ట్ చిన్న, మధ్యస్థ రిపేర్లు చేయించాల్సిన అవసరం ఉందని మీటింగ్ అధికారులు చెప్పినట్టు తెలిసింది. కల్వకుర్తి సహా పలు ఎత్తిపోతల పథకాలకు రిపేర్లు అవసరమని స్పష్టం చేసినట్టు అధికారులు చెబుతున్నారు. మొత్తంగా రూ. కోటి వరకు, ఆ లోపు ఉన్న పనులనే ఓఅండ్ఎం ద్వారా చేయించనున్నట్టు అధికారులు చెప్తున్నారు. రూ.కోటికిపైన ఖర్చయ్యే మరమ్మతు పనులను నేరుగా ప్రభుత్వానికే నివేదించనున్నట్టు తెలిపారు.

# ఇజ్రాయెల్ కర్కశం..

- భూమ్మీద నరకం.. ఉన్మాద దాడితో 45 ప్రాణాలు బలి



దాదాపు 8 నెలలవుతోంది.. ఇజ్రాయెల్-గాజా యుద్ధం మొదలై.. అక్టోబరు 7న ఇజ్రాయెల్ పై హమాస్ ఉగ్ర మూక చేసిన అనూహ్య దాడికి ఇజ్రాయెల్ ప్రతీకార చర్యతో సామాన్య ప్రజానీకం శిక్ష అనుభవిస్తున్నారు. అయితే, తొలినాళ్లలో ఇజ్రాయెల్ తమ దాడులను హమాస్ కేంద్రంగా జరిపింది. ఇప్పుడు మాత్రం పరిస్థితి అదుపుతప్పినట్లు కనిపిస్తోంది. వందమంది పైగా బందీల విడుదల లక్ష్యంతో గాజాపైనే మొదట ఫోకస్ చేసిన ఇజ్రాయెల్ ఇప్పుడు రఫా పైనా విరుచుకుపడుతోంద. ఆ దాడిని తక్షణం నిలిపివేయాలని అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) ఆదేశాలిచ్చినా, అమెరికా సహా ప్రపంచమంతా మొత్తుకుంటున్నా ఏమీ పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి రఫాపై భీకర వైమానిక దాడికి దిగింది. తాజా దాడిలో 45 మంది చనిపోగా.. 60 మందిపైగా గాయపడ్డారు. ఏడు నెలలుగా సాగుతున్న యుద్ధంలో ఇదే అత్యంత దారుణ దాడి అని చెబుతున్నారు. తాజాగా ప్రాణాలు కోల్పోయిన వారిలోనూ సగం మంది మహిళలు, పిల్లలు ఉండడం గమనార్హం. కాగా, ఆదివారం రాత్రి ఇజ్రాయెల్ బాంబింగ్ అనంతరం గుడారాలు దహనం అవుతున్న దృశ్యాలు, కాలిపోతున్న మృతదేహాలు, అవయవాలను కోల్పోయిన చిన్నారుల వీడియోలు బయటకు వచ్చాయి. ఇవి చూసినవారికి కళ్లవెంట నీరు వచ్చేలా ఉంది. యుద్ధంలోనూ ఒక నీతి ఉంటుంది. లొంగిపోయిన శత్రువును వదిలేయాలని, అశక్తులను చంపకూడదని.. చెబుతుంటారు. కానీ ఇజ్రాయెల్ ఇదేమీ పట్టించుకోవడం లేదు. ఆదివారం దాడి చేసిన తల్ అల్ సుల్తాన్ ను సురక్షిత ప్రాంతంగా ఇజ్రాయెలే గతంలో ప్రకటించింది. దీంతో ఉత్తర, మధ్య గాజా నుంచి కట్టుబట్టలతో వచ్చిన పాలస్తీనియన్లు తల్ అల్ సుల్తాన్ లో గుడారాలు వేసుకున్నారు. అలాంటిచోటిపైనే ఇజ్రాయెల్ దాడి చేసిందంటే ఇందులో ఏదో ఉందనే అనుమానం వ్యక్తం అవుతోంది. ఇజ్రాయెల్ తాజా దాడిని దానికి అన్ని విషయాల్లో మద్దతుగా ఉండే అమెరికా సహా ఫ్రాన్స్, స్పెయిన్, ఇటలీ, ఐర్లాండ్, నార్వే ఖండించాయి. ముస్లిం దేశాలైన ఈజిప్ట్, ఖతర్, తుర్కీయే అయితే మండిపడ్డాయి. 'ఈ దారుణాన్ని ఆపండి. అంతర్జాతీయ చట్టాలను గౌరవించండి. తక్షణం కాల్పుల విరమణ పాటించండి" అంటూ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మెక్రాన్ ట్వీట్ చేశాడు."భూమి మీద నరకం గాజా. ఈ దాడి ఇందుకు మరో సాక్ష్యం" అని పాలస్తీనా శరణార్థులకు సంబంధించిన ఐక్యరాజ్యసమితి సంస్థ యూఎన్ఆర్‌డబ్ల్యూఏ తెలిపింది. కాగా, రఫాపై దాడిని తప్పిదమేనని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఒప్పుకొన్నారు. పౌరులకు హాని చేయకూడదని అన్నిప్రయత్నాలు చేసినా.. విషాద ఘటన జరిగిందని చెప్పుకొచ్చారు. అయితే, అంతర్జాతీయ ఒత్తిడికి మాత్రం లొంగే ప్రసక్తే లేదన్నారు. హమాస్ కమాండర్లు ఉన్నారని తమకు తెలిసిందని.. అందుకే తల్ సుల్తాన్ పై దాడి చేశామని ఇజ్రాయెల్ సైన్యం పేర్కొంది. గాజా-ఈజిప్టు సరిహద్దు రఫా క్రాసింగ్ వద్ద ఈజిప్టు, ఇజ్రాయెల్ సైన్యం మధ్య కాల్పులు జరిగాయి.

# కల్కికి సమయం సరిపోతుందా ...?



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకునే హీరోయిన్ గా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన కల్కి 2898 ఏడి సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుంది. ఇప్పటికే విడుదల అవ్వాల్సి ఉన్నా ఎన్నికలు, ఐపీఎల్ ఇతర కారణాల వల్ల వాయిదా వేయడం జరిగింది. జూన్ 27న కల్కి సినిమాను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నట్లు ఇప్పటికే అధికారికంగా ప్రకటన వచ్చింది. అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే ప్రమోషన్ విషయంలో మాత్రం ఫ్యాన్స్ మరియు బయ్యర్లు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు అనే చర్చ జరుగుతోంది. ఇప్పటి వరకు కల్కి మెయిన్ పాయింట్ ఏంటి అనే విషయాన్ని రివీల్ చేయలేదు. సరే దాన్ని రివీల్ చేయకుండానే ఉంచుతారు అనుకున్నా కూడా మెయిన్ లీడ్ సంబంధించిన ప్రమోషన్ చేయలేదు. సినిమాలో కీలకమైన కారు బుజ్జిని భారీ గా ఈవెంట్ నిర్వహించి మరీ పరిచయం చేయడం జరిగింది. కీర్తి సురేష్ వాయిస్ ఓవర్ తో వచ్చిన బుజ్జి పరిచయం వీడియో కు మంచి స్పందన దక్కింది. అయితే కల్కి బడ్జెట్ రేంజ్ కి, టార్గెట్ వసూళ్లను రీచ్ అవ్వాలంటే ప్రమోషన్ అది సరిపోదు అనేది కొందరి అభిప్రాయం. ఆ విషయం పక్కన పెడితే నెల రోజుల సమయం కూడా లేదు కల్కి ప్రమోషన్ ఎంత వరకు చేయగలరు అనే చర్చ కూడా జరుగుతుంది. ఏపీ అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు జూన్ మొదటి వారంలో రానున్నాయి. ఏపీలో కూటమి ప్రభుత్వం వస్తుందని కల్కి నిర్మాతలు ఆశగా ఉన్నారు. ఒక వేళ అక్కడ ప్రభుత్వం మారకుంటే మాత్రం కల్కి సినిమా మేకర్స్ విడుదల ప్లాన్స్ ఏమైనా చేంజ్ అయ్యే అవకాశాలు కూడా ఉన్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. కల్కి సినిమా ను దాదాపుగా రూ.700 కోట్ల బడ్జెట్ తో రూపొందించారు. ఇప్పటికే నాన్ థియేట్రికల్ రైట్స్ ద్వారా దాదాపుగా రూ.400 కోట్ల నుంచి రూ.450 కోట్ల వరకు రాబట్టినట్లుగా సమాచారం అందుతోంది. ఇక థియేటర్ లో విడుదల తర్వాత రూ.2000 కోట్ల టార్గెట్ కల్కి ముందు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇంతటి హైప్ క్రియేట్ చేసిన కల్కి సినిమా ను విడుదల ముందు ఇంకాస్త ఎక్కువగానే ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది. ఎన్నికల ఫలితాల తర్వాత ప్రమోషన్ మొదలు పెడదాం అంటే కనీసం మూడు వారాలు కూడా నిండా ఉండదు. కనుక ఆ సమయం సరిపోతుందా అనేది ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న చర్చ. మేకర్స్ మాత్రం ఇప్పటికే రావాల్సిన క్రేజ్, దక్కాల్సిన పబ్లిసిటీ దక్కింది. కనుక ప్రత్యేకంగా భారీగా ప్రమోషన్ చేయాల్సిన పని లేదు అన్నట్లుగా ఆఫ్ ది రికార్డ్ కామెంట్స్ చేస్తున్నారు.

## జాన్వీ కియరాలకు త్రిప్తి దిమ్రీ షాక్‌లు!



రణబీర్ కపూర్ నటించిన 'యానిమల్'లో ఘాటైన సన్నివేశాల్లో జీవించిన త్రిప్తి దిమ్రి ఆ తర్వాత కెరీర్ బెస్ట్ ప్రాజెక్టుకు కమిటవుతోంది. వరుసగా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో త్రిప్తి బిజీ అయిన సంగతి తెలిసిందే. పలు ఫ్రాంఛైజీ చిత్రాల్లో సీక్వెల్స్ లో నటిస్తున్న ఈ బ్యూటీ జాన్వి కపూర్, కియారా అద్వానీ లాంటి క్రేజీ భామల అవకాశాలకు గండి కొట్టింది. త్రిప్తీ దిమ్రీ 'బ్యాడ్ న్యూజ్'లో విక్కీ కౌషల్, అమ్మీ విర్క్‌లతో కలిసి కనిపిస్తుంది. ఈ చిత్రంలో అనన్య పాండే అతిథి పాత్రలో కనిపిస్తుంది. ఆనంద్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. జూలై 19న సినిమా విడుదల కానుంది. ఈ సినిమా కథాంశం పూర్తిగా కాంప్లికేటెడ్. దీనిలో ఇద్దరు వేర్వేరు మగవారి వీర్యంతో కవలలకు గర్భవతి అయ్యే యువతి కథాంశమిది. కార్తీక్ ఆర్యన్ తో భూల్ భులయా 3లో కియరా అద్వాణీ నటించాల్సి ఉండగా.. త్రిప్తీతోరీప్లేస్‌చేసారు. భూల్‌భూయయ్య 3లో విద్యాబాలన్ కూడా నటించనున్నారు. ఈచిత్రానికి అనీస్ బాజ్మీ దర్శకత్వం వహిస్తున్నారు. మాధురి దీక్షిత్ కూడా ఈ చిత్రంలో ప్రత్యేక ప్రదర్శనలో కనిపిస్తుంది. జాన్వీ కపూర్ నటించిన ధడక్ చిత్రానికి ప్రస్తుతం సీక్వెల్ తెరకెక్కుతోంది. నవంబర్ 22 న ధడక్ 2 థియేటర్లలో విడుదల కానున్నట్లు కరణ్ జోహార్ ప్రకటించారు. ధడక్‌లో జాన్వికపూర్, ఇషాన్ ఖాటర్ నటించగా, ధడక్ 2 లో త్రిప్తి డిమ్రీ - సిద్ధంత్ చతుర్వేది జంటగా నటిస్తు న్నారు. ఒరిజినల్ ధడక్ తరహాలోనే మధ్యతరగతి రిచ్ క్లాస్ నడుమ ప్రేమాయణాన్ని ఇందులో చూపిస్తున్నారు. ఈచిత్రానికి షాజియా ఇక్బాల్ దర్శకత్వం వహిస్తున్నారు. ధర్మ ప్రొడక్షన్స్, జీస్టూడియోస్, క్లౌడ్9 పిక్చర్స్ నిర్మిస్తున్నాయి. జాన్వీ నటించాల్సిన సినిమాలో త్రిప్తీకి అవకాశం దక్కింది. రాజ్‌కుమ్మర్ రావు 'విక్కీ విద్యా కా వోహ్‌వాలా' చిత్రంలో త్రిప్తి అవకాశం అందుకుంది. ఈ ఏడాది అక్టోబర్ 11న ఈ చిత్రం విడుదల కానుంది. రాజ్ షాండిలియా దర్శకత్వం వహిస్తున్నారు. ఇది కామెడీ-డ్రామా అని చెబుతున్నారు. కార్తీక్ ఆర్యన్ తో త్రిప్తిదిమ్రీ రెండవ చిత్రం ఆషికి3. ఈ చిత్రం టైటిల్ వివాదంలో చిక్కుకుంది. ఈ చిత్రానికి అనురాగ్‌బసు దర్శకత్వం వహించనున్నారు. కాస్టింగ్ పై ఇంకా ధృవీకరణ రావాల్సి ఉంది.

# బచ్చలమల్లి భావోద్వేగ ప్రయాణం



అల్లరి నరేశ్ కామెడీ రోల్స్ ఎక్కువ చేసినా.. తను జనాల మెప్పు పొందింది మాత్రం సీరియస్ పాత్రల్లోనే. ప్రాణం, నేను, గమ్యం, శంభో శివశంభో, నాంది, మహర్షి.. రీసెంట్‌గా వచ్చిన 'నా సామిరంగ'.. ఈ సినిమాలన్నిం టిలో ఆయన చేసింది ఎమోషనల్ కేరక్టర్లే. అవే నటుడిగా అల్లరి నరేశ్‌ను ఓ స్థాయిలో నిలబెట్టాయి. ఈ కోవలోనే ఆయన చేస్తున్న సినిమా 'బచ్చల మల్లి'. 1990 కాలంనాటి భావోద్వేగ ప్రయాణంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఉద్వేగవంతమైన పాత్రలో అల్లరినరేశ్ కనిపించను న్నారు. సుబ్బు మంగదేవి దర్శకు డు. రాజేశ్ దండా, బాలాజీ గుత్తా నిర్మాతలు. ఈ సినిమా ఫస్ట్‌లక్ పోస్టర్‌ను మంగళవారం మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో మునుపెన్నడూ చూడని మాస్ అవతారంలో, సీరియస్ లుక్‌తో అల్లరి నరేశ్ కనిపించారు. రిక్షా మీద కూర్చుని సిగరెట్ తాగుతూ, మ్యాసీ హెయిర్, గడ్డంతో మాస్ ప్రేక్షకులకు మెచ్చేలా అల్లరి నరేశ్ లుక్ ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో రోహిణి, రావు రమేశ్, అచ్యుత్‌కుమార్, బలగం జయరామ్, హరితేజ, వైవా హర్ష, ప్రవీణ్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కథనం: విప్పర్తి మధు, కెమెరా: రిచర్డ్ ఎం.నాథన్, సంగీతం: విశాల్ చంద్రశేఖర్.

# విశ్వక్ సేన్ నాకు అన్నయ్య.. మోక్షజ్ఞ వస్తున్నాడు:



బాలకృష్ణ ముఖ్యంగా హీరో విశ్వక్ సేన్‌తో తనకున్న అనుబంధం గురించి ఆయన చాలా చక్కగా వివరణ వివరించారు. విశ్వక్సేన్ హీరోగా నటించిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమా ఈవారం గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇక ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులు ప్రీ రిలీజ్ ఈవెంట్ ను గ్రాండ్ గా నిర్వహించారు. ఇక ఈ వేడుకలో బాలకృష్ణ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. వేడుకలో ఆయన మాట్లాడిన విధానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యంగా హీరో విశ్వక్ సేన్‌తో తనకున్న అనుబంధం గురించి ఆయన చాలా చక్కగా వివరణ వివరిం చారు. బాలకృష్ణ మాట్లాడుతూ.. ముందుగా ఈరోజు చాలా ప్రత్యేకమైన రోజు. నాన్నగారు నందమూరి తారక రామా రావు జయంతి సందర్భంగా ఈ వేడుకకు రావడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఆయన ఇచ్చిన జన్మ వల్లనే ఈ రోజు మీ అందరి ముందు నేను ఉన్నాను. ఆయన నాకు దైవ సమానం. ఇక ఈ వేడుకకు వచ్చిన అభిమానులు అందరికీ కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. %ూశ్రీంశీ =ఝుం% - జాన్వీ కియరాలకు త్రిప్తి దిమ్రీ షాక్‌లు! ఇక గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాను నిర్మించిన నిర్మాత నాగ వంశీ గారికి అలాగే సాయి సౌజన్య గారికి కూడా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ఈ సినిమా వారికి మంచి విజయాన్ని అందించాలి అని కోరుకుంటున్నాను. ఇక ఇందులో హీరోగా నటించిన విశ్వక్ సేన్ తో నాకు మంచి అనుబంధం ఉంది. ఒక తల్లి కడుపులో పుట్టకపోయినప్పటికీ కూడా నాకు సోదరుడు లాంటి. వాడు ఒక విధంగా ఆయనకు నేను తమ్ముడిని అంటూ నవ్వుతూ మాట్లాడారు. దాదాపు ఇద్దరి భావాలు కూడా ఒకే విధంగా ఉంటాయి. ఒక విధంగా నాకు అతను అన్నయ్య లాంటి వాడు. మొదటి నుంచి కూడా అతని జర్నీ చూస్తున్నాను. చాలా మంచి నటుడు. ఎప్పుడు కొత్తగా కనిపించడానికి నేను ప్రయత్నిస్తాను. సినిమా సినిమాకు తేడా ఉండాలి. ఆ ఉడుకు రక్తం విశ్వక్సేన్ లో కనిపించింది. ఈ సినిమా టైటిల్ చాలా విచిత్రంగా ఉంది. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి టైటిల్ తోనే చాలా ఆసక్తిగా కనిపిస్తుంది. సినిమాలో గోదావరి అందాలతో పాటు చాలా ఎమోషన్ ఉన్నట్లు అనిపిస్తుంది. మంచి కిక్కు ఇచ్చేలా ఉందనిపిస్తోంది. కొత్తగా ట్రై చేస్తే ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. అదే తరహాలో ఈ సినిమా చేశారు అనిపిస్తుంది. ఇక దర్శకుడు కృష్ణ చైతన్య మేకింగ్ చాలా గొప్పగా ఉంది. ఇంతకుముందు అతను నారా రోహిత్ తో రౌడీ ఫెలో చేశారు. చాలా మంచి సినిమాలు చేశాడు. ఈ సినిమాను కూడా తప్పకుండా ఆదరిస్తారు హిట్ అవుతుంది అనుకుంటున్నాను..నేహా శెట్టి కత్తి. అంజలి ఖతర్నాక్.. ఇద్దరూ చాలా అందమైన హీరోయిన్స్. అంజలితో నేను డిక్టేటర్ అనే సినిమా చేశాను. ఆమె భావాలు కూడా నాకు దగ్గరగా ఉంటాయి. ఇద్దరికి కూడా ఈ సినిమా మంచి సక్సెస్ ఇవ్వాలి. నెక్స్ట్ ఇక ఈ సినిమా విజయోత్సవ సభలో ఇంకా ఎక్కువ మాట్లాడతాను. ఈ తరం వారిని చాలామంది స్ఫూర్తిగా తీసుకోవాలి. రేపు మా వాడు కూడా ఇండస్ట్రీకి రావాలి. మోక్షజ్ఞ కూడా మీ అందరినీ స్ఫూర్తిగా తీసుకోవాలి. నన్ను ఎప్పుడూ స్ఫూర్తిగా తీసుకోవద్దు అనే చెబుతాను. ఎందుకంటే భవిష్యత్తు ఎలా ఉంటుందో అలా ప్రేక్షకులకు తగ్గట్టుగా మనం ఉండాలి. అడివి శేష సిద్దు జొన్నలగడ్డ లాంటివాళ్లేనే స్ఫూర్తిగా తీసుకోవాలి అని మా మోక్షజ్ఞ చెబుతూ ఉంటాను. అలాగే ఎప్పుడు కొత్త కంటెంట్ తో ప్రేక్షకులను అలరించాలి. ఇక ఈ సినిమాకు పనిచేసిన ప్రతి ఒక్కరికి కూడా మంచి విజయాన్ని అందించాలని కోరుకుంటున్నాను. అందరికీ మరొక్కసారి కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఒక స్పెషల్ కాంబో గురించి త్వరలోనే చెప్పబోతున్నాము అని నందమూరి బాలకృష్ణ తన మాటలతో ఎంతగానో ఆకట్టుకున్నారు.

## పిల్లలను విక్రయిస్తున్న ముఠా అరెస్టు..

(మొదటిపేజీ తరువాయి)

వెలుగులోకి వచ్చింది. నాలుగు రోజుల క్రితం పీర్జాదిగూడలో రూ. 4.50 లక్షలకు ఆర్‌ఎంపీ డాక్టర్ శోభారాణి శిశువును విక్రయించారు. ఆమెకు సహకరించిన మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేయడంతో ముఠా గుట్టురట్టయింది. మొత్తం 16 మంది ఈ చిన్నారులను విక్రయించినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ సందర్భంగా కేసు వివరాలను రాచకొండ సీపీ తరుణ్ జోషి మంగళవారం మీడియాకు వెల్లడించారు. పిల్లల విక్రయ ముఠా రాకెట్‌తో సంబంధం ఉన్న ఏజెంట్లు, సబ్ ఏజెంట్లు మొత్తం ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఇటీవల మేడిపల్లిలో శోభారాణి, సలీం, స్వప్నలను అరెస్టు చేశాం. వారిని అరెస్టు చేసిన సమయంలో ఇద్దరు చిన్నారులను రక్షించాం. సంతానం లేని వారికి పిల్లలను విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లు స్పష్టం చేశారు. ఢిల్లీ, పుణె నుంచి చిన్నారులను తీసుకొచ్చి అమ్ముతున్నట్లు తమ దర్యాప్తులో తేలిందన్నారు సీపీ. ఢిల్లీ, పుణెలో ఉన్నవారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందం వెళ్లిందన్నారు. తల్లిదండ్రుల నుంచి రూ. 50 వేలకు కొనుగోలు చేసి రూ. 1.80 లక్షల నుంచి రూ. 5.50 లక్షల వరకు చిన్నారులను విక్రయిస్తున్నారని రాచకొండ సీపీ తెలిపారు. పిల్లలను విక్రయిస్తున్న అంతరాష్ట్ర ముఠాను పోలీసులు అరెస్ట్ చేసి.. 16 మంది చిన్నారులను మేడిపల్లి పోలీసులు కాపాడారు.

## ఆర్టీఏపై ఏసీబీ పంజా

(మొదటిపేజీ తరువాయి)

వేలాది వాహనాల నుంచి లంచాలు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఆర్టీఏ కార్యాలయాల్లో ఆర్టీఏ బ్రోకర్లు హవా కొనసాగిస్తున్నారని, సామాన్యులు లంచం ఇవ్వనిదే పని కావడం లేదని ఫిర్యాదు అందాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భారీ ఎత్తున ఆర్టీఏ అధికారుల బదిలీలు జరిగాయని, ఈ బదిలీల్లో పెద్ద ఎత్తున పైరవీలు జరిగాయని ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఏకకాలంలో ఉమ్మడి పది జిల్లాల పరిధిలోని చెక్‌పోస్టులలో తనిఖీలు చేపట్టారు.

## తెలంగాణలో బీర్ వార్..అసలేం జరిగింది?

ప్రభుత్వ పాలసీల్లో ఏదైనా మార్పు ఉంటే కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారని వివరించారు. కొత్తబీర్ బ్రాండ్లను మార్కెట్ లోకి ప్రవేశ పెట్టటానికి వీలుగానే కొంతకాలంగా ప్రముఖ బ్రాండ్ల బీర్ సరఫరాను నిలిపేసినట్లుగా బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ వాదనకు బలం చేకూరేలా బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ మాట్లాడుతూ.. కొత్త బ్రాండ్ల మద్యానికి రాష్ట్రంలో అవకాశం ఇవ్వలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు అబద్ధం చెబుతున్నారని, సంబంధిత శాఖ మంత్రికి తెలియకుండానే తెలంగాణలో బీర్లు అమ్మేందుకు సోం డిస్టిలరీస్ కంపెనీతో సీఎం రేవంత్ రెడ్డి డీల్ చేసి.. అనుమతి ఇచ్చారా? అని ప్రశ్నించటం గమనార్హం. మొత్తంగా ముఖ్యమంత్రికి మంత్రికి మధ్య లొల్లి పెట్టేందుకు బీర్ ఎపిసోడ్ ను ఒక అస్త్రంగా విపక్ష నేతలు వాడుతున్నారా? అన్నదిప్పుడు చర్చగా మారింది.

# ఈ సమ్మర్‌కి సరైన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

'నాకు కొంచెం కాన్ఫిడెన్స్ తక్కువ. అందుకే చుట్టూవున్న వాళ్ల దగ్గర నుంచి తీసుకుంటూ వుంటా. 'బేబీ' చేసేటప్పుడు 'సినిమా ఎలా వస్తుంది?' అని సాయిరాజేశ్, ఎస్‌కేఎన్, మారుతిగార్లకు పదే పదే కాల్‌చేసి అడిగేవాడ్ని. 'నువ్వు చేస్తున్న సినిమా సాధారణమైనది కాదు.. ఈ సినిమాతో నీ కెరీర్ మారిపోతుంది' అని ఓరోజు మారుతి చెప్పారు. ఆయన అన్నదే జరిగింది. ఈ సినిమా విషయంలోనూ అలాగే దర్శకుడు ఉదయ్‌ని పదేపదే ఫోన్లు చేసి విసిగించేవాడ్ని. నిన్న సంబంధంలేని కొందరు యూత్‌కి 'గం గం గణేశా..' స్పెషల్ షో వేసి చూపించాం. వాళ్లంతా సూపర్‌గా ఎంజాయ్ చేశారు. అప్పుడు నమ్మకం కుదిరింది. ఈ సమ్మర్‌కు సరైన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'గం గం గణేశా..' అన్నారు హీరో ఆనంద్ దేవరకొండ. ఆయన హీరోగా రూపొందిన ఈ చిత్రానికి ఉదయ్‌శెట్టి దర్శకుడు. కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మాతలు. ఈ నెల 31న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ వేడుకలో ఆనంద్ దేవరకొండ మాట్లాడారు. అతిథిగా విచ్చేసిన రష్మిక మందన్నా మాట్లాడుతూ 'ఆనంద్ నాకు ఒక బ్రదర్. తనకి తెలీదు.. తనపై నేను చాలా డిపెండ్ అవుతుంటా. ఈ సినిమా సక్సెస్ అయితే ఆనంద్ మొహంలో నవ్వు



ఉంటుంది. ఆ నవ్వే నేను కోరుకునేది. అందుకే ఈ సినిమా తప్పకుండా పెద్ద హిట్ కావాలి' అని ఆశాభావం వెలిబుచ్చింది. ఇంకా చిత్ర యూనిట్ సభ్యులతోపాటు నిర్మాత బన్నీవాసు, 'బేబీ' దర్శకుడు సాయిరాజేశ్, 'బేబీ' నిర్మాత ఎస్‌కేఎన్, డైరెక్టర్ అనుదీప్ కె.వి, మధుర శ్రీధర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఉచితాలు తప్పు..హామీలు ఒప్పు: మేనిఫెస్టోలపై సుప్రీంకోర్టు

రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ఇస్తున్న మేనిఫెస్టోల గురించి.. దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ సాగుతున్న విషయం తెలిసిందే. మరీ ముఖ్యంగా ఉచిత హామీలు ఇస్తూ.. ఎన్నికల్లో ఓట్లు రాబట్టుకునేందుకు దాదాపు దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతీయ పార్టీలూ ప్రయత్నిస్తున్నారు. వీటిలో దేనికి మినహాయింపు లేదు. అయితే.. ఈ గాటలో ఇప్పుడు కీలక జాతీయ పార్టీ కాంగ్రెస్ కూడా చేరిపోయింది. తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే.. ఏటా పేదలకు రూ.లక్ష ఉచితంగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తామని తాజా సార్వత్రిక ఎన్నికల సంగ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. మేనిఫెస్టోలనూ చేర్చింది. ఇక, ఢిల్లీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు. ఏపీలో కూటమి పార్టీలు కూడా ఉచిత ప్రయాణం కల్పిస్తామని తాజా ఎన్నికల్లో హామీ ఇచ్చాయి. అయితే.. ఉచిత హామీల విషయంలో ఇప్పటికే సుప్రీంకోర్టు అనేక సందర్భాల్లో ఫైరైంది. ఉచిత హామీలు ఎలా ఇస్తారని నిలదీసింది. అన్ని పార్టీల అభిప్రాయాలు చెప్పాలని గత ఏడాది ఆదేశించింది. దీనిపై తీర్పు ఇంకా ఇవ్వాల్సి ఉంది. అంటే ఒక రకంగా ఉచితాలు తప్పనే సుప్రీంకోర్టు అభిప్రాయపడుతోంది. అయితే..



ఇంతలోనే మేనిఫెస్టోల వ్యవహారం తెరమీదికి వచ్చింది. తాజాగా కర్ణాటకకు చెందిన చామరాజనగర్ నియోజకవర్గంలో ఓడిపోయిన అభ్యర్థి.. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోను సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఇది అవినీతి కిందకే వస్తుందని.. మేనిఫెస్టోలను ప్రకటించకుండా చూడాలని.. ఈ మేరకు ఆదేశాలు ఇవ్వాలని కూడా శశాంక జె శ్రీధర సుప్రీం కోర్టును కోరారు. దీనిపై సుదీర్ఘ విచారణ చేసిన కోర్టు.. తాజాగా తీర్పు వెలువరించింది. మేనిఫెస్టోలను తప్పుపట్టేందుకు ఏమీలేదని తెలిపింది. అంతేకాదు.. ఇవి అవినీతి కిందకి రాబోవని చెప్పడం గమనార్హం. అవినీతి అంటే.. నేరుగా ఆశించి తీసుకోవడం. మేనిఫెస్టోల్లో పేర్కొనేవి హామీలు మాత్రమే. అవి నిర్దేశిత పంథాలో చేయాలని ఏమీ లేదు. అవకాశం వీలును బట్టి ఇచ్చే హామీలకు.. అవినీతికి చాలా తేడా ఉంది. మేనిఫెస్టోలు ఇవ్వడం తప్పుకాదు-అని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో శశాంక జె శ్రీధర దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టి వేసింది. అయితే.. ఉచితాలు లేని మేనిఫె స్టోలు దాదాపు లేనేలేవు. అయితే.. ఉచితాలు తప్పుపడుతున్న కోర్టు.. మేనిఫెస్టోలను అవినీతి కాదని తేల్చి చెప్పడం విశేషం.